Visit us @ http://epaper.suryaa.com



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

బుధవారం, 03 జూలై 2024

పేజీలు : 03

## పాఠశాలలో తాగునీటి కటకట.

ఎడపల్లి, జులై 2, సూర్య మేజర్ న్యూస్

ఎడపల్లి మండలం తానాకాలన్ గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గత 15 రోజులుగా త్రాగునీరు లేక విలవిల్లాడిన విద్యార్థులు విషయం తెలిసి విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం పాఠశాల చేరుకొని ప్రధానోపాధ్యాయులు నరేందర్ ను నిలదీశారు. ఈ సందర్భంగా వారు పిల్లలు ఇంటి నుండి రెండు లీటర్ల నీరు తీసుకువస్తున్నారని, దీంతో పాటు ఇంటికి వస్తున్నారని,రోడ్డుపై ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరూ బాధ్యులని అతన్ని తీవ్రంగా నిలదీశారు. దీంతో ఆయన నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ ధర్నా నిర్వహించి ఆందోళన చేపట్టారు. ఎంఈఓ రామారావు కలుగజేసుకొని రేపటిలోగా నీటి సరఫరాను ప్రారంభిస్తామని, అక్కడ సమస్యను తొలగించి చర్యలు దిద్దుబాటు చేపడతామని తెలుపగా వారు శాంతించారు.



## శివాయ పల్లిలో ఏక్ పేడ్ మాకా నామ్

### అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి సంధ్యా బాల్ రాజు

రాజంపేట, జులై 02, సూర్య మేజర్ న్యూస్

శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాల్లో భాగంగా దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోది పిలుపు మేరకు ఏక్ పేడ్ మాకా నామ్ అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా మహిళ మోర్చ రాష్ట్ర కార్యదర్శి సంధ్య బాలరాజ్ రాజంపేట మండలం శివాయిపల్లె గ్రామంలో మహిళలతో కలిసి మొక్కను నాటరు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి మహిళ కార్యకర్త తమవంతు బాధ్యతగా అమ్మ పేరున ఒక్క మొక్కను నాటి దానిని సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఆమె సూచించారు.గ్రామంలో ప్రతి మహిళలకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు, మహిళలు పాల్గొనడం జరిగింది.



## పదవి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరలేదు. - ఎమ్మెల్యే పోచారం.

## కలిసి పని చేస్తాం- బాన్సువాడ ను అభివృద్ధి చేస్తాం - కాసుల బాలరాజు.





కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జులై 2, సూర్య మేజర్ న్యూస్

మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని మంగళవారం బాన్సువాడ పట్టణంలోని నివాసంలో బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసుల బాలరాజు, కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమావేశంలో పోచారం మాట్లాడుతూ., బాన్సువాడ నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. రాజకీయ జీవితం ముగిసేలోగా బాన్సువాడ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చడమే తన ఆశయమని అన్నారు. అలాగే మంత్రి పదవి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరలేదని, అలాంటి ఉద్యేశం, ఆలోచన కూడా లేదని, ఉన్నత పదవులు నాకు కొత్త కాదని అన్నారు. బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధే ముఖ్యమని, కాంగ్రెస్ పార్టీలో అందరిని కలుపుకుని పోతూ, ఏకపక్ష నిర్ణయాలు ఉండకుండా అందరిని కడుపులో పెట్టుకుని చూసుకుంటానని పేర్కొన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి కాంగ్రెస్ నాయకుల సహకారం కావాలని కోరారు. 1977 లో తన రాజకీయ జీవితం కాంగ్రెస్ పార్టీతోనే ప్రారంభించారని, తదుపరి టిడిపి, టిఆర్ యస్ లలో పనిచేశానని గుర్తు చేసారు. తన రాజకీయ ప్రస్థానం ఏ పార్టీతో మొదలైందో తిరిగి అక్కడికే వచ్చానని, తను ఏ పార్టీలో ఉన్నా నిజాయితీ, నిబద్ధత చాలా ముఖ్యం. ఏం చెప్పుతామో అదే చేయాలి. ఏ రంగంలో అయినా క్రమశిక్షణ చాలా ముఖ్యమని అన్నారు. అలాగే కాసుల బాలరాజు ఏ పనిచేసినా మడమ తిప్పడు. అందుకే అతని పనితీరును గమనించిన రాష్ట్ర నాయకత్వం బాలరాజుకి రాష్ట్ర స్థాయి ఉన్నత పదవిని ఇవ్వబోతుందని, బాలరాజుకి రాష్ట్ర స్థాయి పదవి రావడం పట్ల సంతోషించాలని తెలిపారు. టీడీపీ లో తను, కాసుల బాలరాజు ఇద్దరం కలిసి పనిచేశామని, ఇద్దరం అత్యంత సన్నిహితంగా ఉండేవారమని గుర్తుచేశారు. ఏదైవైనా రాజకీయంగా విడిపోయినా ఇద్దరి మద్య వ్యక్తిగతంగా ఎలాంటి వైరం లేదని స్పష్టం చేసారు. రాజకీయాలలో విమర్శలు సహజం, కానీ వ్యక్తిగతంగా ఎలాంటి శత్రుత్వం ఉండకూడదని, ఎప్పుడైనా లోకల్ లోకలే. బయట నుండి వచ్చిన వాళ్ళు అద్దెకు ఉండేవారు మాత్రమే అని ఏనుగు రవీందర్ రెడ్డి గురించి మాట్లాడారు. బాలరాజు కు కార్పొరేషన్ చైర్మన్ పదవి వస్తే వాళ్ళకు కడుపు నొప్పి ఎందుకని ప్రశ్నించారు. బాన్సువాడ నియోజకవర్గంలో గత ఇరవై ఏళ్ళుగా కాంగ్రెస్ జెండా మోసింది కాసుల బాలరాజు. అలాంటి వ్యక్తికి ఉన్నత పదవి వస్తే సంతోషించాలి తప్ప అడ్డం పడకూడదని, నాకు బయటకు ఒకటి, లోపల ఒకటి ఉండదని, మొదటినుంచి కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన నాయకులను, కార్యకర్తలను

2

## త్వరలో బిఆర్ఎస్ దుకాణం బంద్ : ప్రభుత్వ సలహాదారుడు



బిక్కనూర్, జూలై 02, సూర్య మేజర్ న్యూస్

త్వరలో బిఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైకోర్టులో కేసీఆర్ దేశంలో అందరూ సీఎంల కంటే ఎక్కువ కెసిఆర్ కు హైకోర్టు మొట్టికాయలు వేసిందన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరితే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కొడుకు కేటీఆర్ నీతులు మాట్లాడుతున్నారని, గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన వారిని భయభ్రాంతులకు గురిచేసి బిఆర్ఎస్ లో చేర్చుకున్న చరిత్ర కెసిఆర్ కేటీఆర్ లకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో కెసిఆర్, దేశంలో మోడీ ఇద్దరూ ఒకటేనని, నీట్ పరీక్ష లీక్ పై దున్నపోతుపై వర్షం పడ్డట్టు మోదీ కేంద్ర ప్రభుత్వం వైఖరి ఉందన్నారు. 24 లక్షల మంది విద్యార్థులు రోడ్డున పడ్డ నిర్లక్ష్య వైఖరిలో మోడీ ఉందన్నారు. ఇకనుండి దేశంలో బిజెపి ఆటలు నడవవని, రాహుల్ గాంధీ సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదన్నారు.హింస విద్వేషాలతో బిజెపి రాజకీయాలు దేశ ప్రజలను విభజిస్తున్నారని, ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి ఆమెని నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఎంపీపీ గాల్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి మండల నాయకులు పాల్గొన్నారు.

## పదవి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరలేదు. - ఎమ్మెల్యే పోచారం.

## కలిసి పని చేస్తాం- బాన్సువాడ ను అభివృద్ధి చేస్తాం - కాసుల బాలరాజు.

( మొదటి పేజీ తరువాయి )





గౌరవించాలని, ఇక నుండి పాత, కొత్త అని తేడా లేకుండా అందరం ఒక్కతాటిపై కలిసి నడవాలని, అందరం కలిసి భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికలలో విజయం సాధిద్దామని అన్నారు. రేవంత్ రెడ్డిని కలిసినప్పుడు నియోజకవర్గ సమస్యలపై వివరించినప్పుడు ఆయన సానుకూలంగా స్పందించారని, తనకు ఎలాంటి ఆశలు లేవని, నియోజకవర్గ అభివృద్ధే తన ఆశయమని స్పష్టం చేసారు.

**కాసుల బాలరాజు మాట్లాడుతూ.,** శ్రీనివాస్ రెడ్డి మనస్తత్వం తనకు బాగా తెలుసునని, మాట గట్టిగా ఉన్నా మనసు మెత్తనిది. అడిగితే కాదనడని అన్నారు. పోచారం కాంగ్రెస్ పార్టీలోకి తీసుకునే ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు ఫోన్ చేసి అభిప్రాయం అడిగారు.బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉన్నది. పోచారం వస్తే అత్యంత బలంగా మారుతుందని చెప్పానని అన్నారు. పోచారం వస్తే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, గతంలో కూడా తను పోచారంతో కలిసి పనిచేసాను, ఇప్పుడు కూడా కలిసి బ్రహ్మాండంగా పనిచేస్తానని అన్నారు. పోచారం, ఆయన కొడుకు తోను కలిసి పని చేయడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదని, తనకు పార్టీ ముఖ్యం. కొంతమంది దుష్ట శక్తుల నుండి పార్టీని కాపాడుకోవాలంటే పోచారం కాంగ్రెస్ పార్టీలోకి రావాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. గతంలో ప్రతిపక్ష పార్టీ నాయకునిగా పోచారంపై రాజకీయంగా పోరాడాను తప్ప తనకు, పోచారం కు వ్యక్తిగతంగా ఎలాంటి శత్రుత్వం లేదని, నేను పార్టీకి కట్టుబడి పనిచేసే వ్యక్తినని, గ్రామాలలో ఏ అవసరం వచ్చినా, సమస్య ఉన్నా తనకు అయినా పోచారం కి అయినా నేరుగా సంప్రదించాలని, అందరికీ న్యాయం జరుగుతుందని స్పష్టం చేసారు.

## వన మహోత్సవానికి మొక్కలను సిద్ధంగా ఉంచాలి

**బిక్కనూర్, జూలై 02, సూర్య మేజర్ న్యూస్**

మరో వారం రోజుల్లో ప్రారంభం కానున్న వన మహోత్సవానికి మొక్కలను సిద్ధంగా ఉంచాలని, మండల ప్రత్యేక అధికారిని రజిత గ్రామ నర్సరీ క్షేత్ర సహాయకులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామ నర్సరీని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా నర్సరీలో పెంచిన వివిధ రకాల మొక్కలను ఆమె పరిశీలించారు. వన మహోత్సవంలో అన్ని శాఖల అధికారులు పెద్ద ఎత్తున మొక్కలు నాటడం జరుగుతుందని, అన్ని రకాల మొక్కలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ క్షేత్ర సహాయకులు ఉన్నారు.



## ఈదురుగాలులపై వర్షం విరిగిన పలు విద్యుత్ స్తంభాలు

### మండల కేంద్రంలో విద్యుత్ సరఫరా కు అంతరాయాలు - సిబ్బంది తక్షణ చర్యలు

**బిచ్కుంద, జూలై 2, సూర్య మేజర్ న్యూ**

బిచ్కుంద మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతంలో గల పాత గ్రంథాలయం మొదలుకొని పలుచోట్ల సాయంత్రం సుమారు ఐదు గంటల ప్రాంతంలో వీచిన ఈదురుగాలుల ప్రభావానికి పలు విద్యుత్ స్తంభాలు విరిగిపోయి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం నెలకొంది. హుటాహుటిన స్పందించిన స్థానిక విద్యుత్ అధికారుల సిబ్బంది బృందం స్పందించి విద్యుత్ అంతరాయానికి చెక్ పెట్టే తరహాలో తమ పనులను ముమ్మరం చేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే..పాత లైబ్రరీ మరియు కరెంట్ ఆఫీస్ దగ్గర పోల్ విరిగిపోవడంతో అంబేద్కర్ చౌరస్తా మొదలుకొని బియ్యం బజార్ జొన్నల బజార్ గాంధీచౌక్ మఠం గల్లీ ప్రశాంత్ కాలనీ పోలీస్ స్టేషన్ గల్లీ లో కరెంట్ సరఫరా ను పునరుద్ధరించడానికి తక్షణ చర్యల్లో భాగంగా సిబ్బంది తీవ్రంగా శ్రమించి దీర్ఘకాలిక




సమయం పాటు శ్రమించారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో విద్యుత్ సేవల విషయమై ముందస్తు సమాచారం అందిస్తూ మరి విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడిన విషయమై ప్రజలందరూ తమ వంతు సహకారం అందించాలంటూ పలు సోషల్ మీడియా గ్రూపుల ద్వారా ప్రజలకు విజ్ఞప్తి సందేశాలు పంపించారు .

## వినియోగదారుల హక్కులను పరిరక్షించాలి

**వినియోగదారుల సేవా సమితి రాష్ట్ర కార్యదర్శి ఇసాయిపేట్ నరేష్**

**కామారెడ్డి రూరల్, సూర్య మేజర్ న్యూస్, జూలై 02:**

వినియోగదారుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర కార్యదర్శి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ., ముద్రించిన ధర కంటే ఎక్కువ వసూలు చేయడం జరుగుతుందన్నారు. సరుకులలో నాణ్యత లోపం, కల్తీ జరుగుతుందని ఆయన ఆరోపించారు. వంట గ్యాస్, రేషన్ సమస్యలు వివిధ బిల్లుల సమస్యలు పెట్రోల్ బంకులు మోసాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. నకిలీ మందులు వ్యాపార విద్య వ్యాపార విద్య నకిలీ మందులు మోసపూరితమైన ప్రకటనలతో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని ఆయన ధ్వజ మెత్తారు .అన్ని రకాల కాలుష్యానికి సంబంధించిన అనేక సమస్యలకు అక్రమాలకు నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దోపిడీదారులను ప్రశ్నించక పోవడం తో దోపిడిదారుల అక్రమాలు రోజురోజుకు పెరుగుతున్నాయి అన్నారు. సమాజాన్ని మంచి సమాచారం మంచి సమాజాన్నితీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.



## మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్.

### సిబ్బంది నిర్లక్ష్యం పై ఆగ్రహం. మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశం.

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 2**

కామారెడ్డి పట్టణంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను మున్సిపల్ ఛైర్పర్సన్ అకస్మాత్తుగా సందర్శించారు. సిబ్బంది నిర్లక్ష్యం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశాల జారీ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా మాట్లాడుతూ., పిల్లలకు సరైన మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదు అలాగే రోజువారీగా ఒకటే రకమైన కరీస్ మరియు స్నాక్స్ పెట్టడం జరుగుతుందని పిల్లలు చెప్పడం జరిగింది. మరియు బాత్రూం, టాయిలెట్స్ మరియు మంచినీటి సౌకర్యం కూడా సరిగా లేదని పిల్లలు తెలియజేశారు. దాదాపు మూడు గంటలకు సమయం కేటాయించి అక్కడ ఉన్న పరిస్థితులు దగ్గరుండి చూసి ప్రిన్సిపల్ కి కాల్ చేయగా దీని మీద చర్యలు తీసుకుంటానని అన్నారు. అనంతరం మైనార్టీ బాలికల తో కూర్చొని భోజనం చేయడం జరిగింది. భోజనం కూడా సరిగా లేనందున దీని పై చర్యలు తీసుకుంటాం మరియు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాను అని చైర్ పర్సన్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ



## బాల కార్మికులతో పనిచేస్తే కఠిన చర్యలు తప్పవు.

**ఎడపల్లి, జూలై 2, సూర్య మేజర్ న్యూస్:**

ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా నరేందర్ రాజు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ అనిల్ లీగల్ కం రోహిబిషన్ ఆఫీసర్ తో కలిసి ఎడపల్లి మండల కేంద్రంలో మంగళవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా బాల బాలికల చేత పనిచేస్తే యజమానికి 60 వేల జరిమానా విధించడంతోపాటు,రెండు నెలల నుండి 6 నెలల వరకు జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు. బాల కార్మికులు లేని సమాజాన్ని నిర్మించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో షావుకాత్ బేగం పోలీస్ కానిస్టేబుల్ మమత, తదితరులు పాల్గొన్నారు.

## దళితుల పట్ల వివక్ష చూపితే చర్యలు తప్పవు.: ఏఎస్సై లింబాద్రి.

**పిట్లం, జులై 2, సూర్య మేజర్ న్యూస్**

మంగళవారం సివిల్ రైట్ డే సందర్భంగా పిట్లం మండలం చిల్లరికి గ్రామంలో ఏర్పాటు చేసిన సదస్సులో దళితుల పట్ల ఎవరైనా వివక్ష చూపిన యెడల వారి పైన చర్యలు ఉండునని, దళితులు అని వారిని హొటల్లో గాని ప్రార్థన మందిరాలలో గాని ఎవరైనా వారిని అవమానపరిచిన వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకొనబడుతుందని ఏఎస్సై లింబాద్రి అన్నారు. అలాగే వారికి అవేర్నెస్ చేయడమైనది. ఇట్టి ప్రోగ్రాంలో ఏఎస్ఐ లింబాద్రి మరియు రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆర్ ఐ కులకర్ణి, మాజీ సర్పంచ్ రమేష్, గ్రామ పెద్దలు, దళిత సంఘాల పెద్ద మనుషులు పాల్గొనడం జరిగింది.



## ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ఉన్నత స్థాయి పదవుల్లో వున్నారు..!

### సీఐ రవీందర్ నాయక్..!

**ఎల్లారెడ్డి, జూలై 2, సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి మండల పరిధిలోని వెల్లుట్లపేటలో గల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నాడు ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్ విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో ఉన్నత శిఖరాలకు ఎదిగిన మహానుభావులందరూ అత్యధికంగా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించిన ఉన్నత శిఖరాలకు ఎదిగారని, గొప్ప మేధావులను తయారు చేసిన ఘనత ప్రభుత్వ పాఠశాలలకు ఉన్నట్లు చరిత్ర చెబుతుందని పేర్కొన్నారు. తాను కూడా చిన్నప్పుడు నిజాంసాగర్ నవోదయ పాఠశాలలోని చదివానని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తన వంతుగా సహాయం చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ అశోక్ గౌడ్, ప్రేమ్ సింగ్,మాజీ సర్పంచ్ సుతారి సాయిలు, గోషేకే.గణపతి, రాజా గౌడ్,కిషన్, భూమయ్య,సాయ గౌడ్, బాలాజీ, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి బీజేపీ కార్యకర్త అమ్మ తో కలిసి ఒక మొక్క నాటి సోషల్ మీడియా లో పెట్టాలి

- ఆ మొక్క పెరిగి పెద్దగా అయ్యే వరకు భాధ్యత తీసుకోవాలి
- జులై 6 శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి రోజున నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో నిర్వహించాలి
- ప్రకృతి ని కాపాడుకోవడం అందరి బాధ్యత
- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జులై 2, సూర్య మేజర్ న్యూస్ దేశ ప్రధాని నరేంద్ర మోది పిలుపు మేరకు ఏక్ పేడ్ మా కా నామ్ – అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి శాసన సభ్యులు, బీజేపీ శాసన సభ పక్ష ఉపనేత కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ., ప్రధాని నరేంద్ర మోది గత నెల 5వ తేదిన పర్యావరణ దినోత్సవం రోజున ప్రారంభించిన ఏక్ పేడ్ మా కా నామ్ – అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా ప్రతి బీజేపీ కార్యకర్త అమ్మ తో కలిసి ఒక మొక్క నాటి సోషల్ మీడియా లో పెట్టాలనీ, ఆ మొక్క పెరిగి పెద్దగా అయ్యే వరకు భాధ్యత తీసుకోవాలనీ అన్నారు. జులై 6 శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి రోజున నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో నిర్వహించాలనీ అన్నారు. ప్రకృతిని కాపాడుకోవడం అందరి బాధ్యత కాబట్టి యువత, మహిళలు, పెద్దలు అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, నాయకులు శ్రీధర్, సంతోష్, రనీల్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ ఖాళీ కుర్చీకి వినతి పత్రం ఇచ్చిన జెవైఎం



రామారెడ్డి, జూలై 02 , సూర్య మేజర్ న్యూస్ : తాసిల్దార్ కాలికుర్చకి వినతి పత్రం ఇచ్చినట్లు బిజెవైఎం సభ్యులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు. నీళ్ళు – నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా హామీలు ఇచ్చి దాటవేస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు దగా పడ్డారని అన్నారు. నిరుద్యోగులకు మూడు ఇచ్చినట్లుగానే రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రభుత్వం మోసం చేస్తుందని జగమెరిగిన సత్యం అని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చేయి చూపించిందని అన్నారు. బీజేవైఎం నిరుద్యోగుల పట్ల పోరాటం కొన్ని సంవత్సరాలుగా చేస్తుందని గుర్తు చేశారు. నిరుద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవతి ప్రేమ చూపిస్తుందని అన్నారు. రాష్ట్రంలో నియంతృత్వ ప్రభుత్వం అదే పంథలో నడుస్తూ ,హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. ఇట్టి మోసాలను ఎండగడుతూ, తెలంగాణ యువత తరపున, బీజేవైఎం నిరుద్యోగుల పట్ల వెన్నంటుండి పోరాటాలు చేస్తూనే ఉందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తుందని, కనీస స్పందన లేకుండా కాల గడుపుతుందన్నారు. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు ఉదృతం చేస్తామన్నారు. జిల్లా అధికారులు నిరుద్యోగుల సమస్యలను జిల్లా కలెక్టర్ గారి వద్దకు తీసుకెళ్ళాలని వేడుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యోగాల శాఖ నిరుద్యోగుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని బీజేవైఎం సభ్యులు డిమాండ్ చేశారు. వారి డిమాండ్ లు (1) గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 100 శాతం ప్రకారం క్వాలిపై చేయాలి. (2) గ్రూప్–2 గ్రూప్ (3) నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచా లి. (3, 5 ) వేల టీచర్ పోస్టుల తో మేగ డీఎస్సీని నిర్వహించాలి. ప్రస్తుత డీఎస్సీ పరీక్ష నిర్వహించ లేక వాయిదాలు వేస్తూనే ఉందన్నారు .వెంటనే తాదీలను ప్రకటించాలి. ( 4) అన్ని నియమకాల్లో మహిళ అభ్యర్థులకు 33 శాతం రిజర్వేషన్ కేటాయించాలి. (5) పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగం కోసం రాత పరీక్ష పూర్తి చేసుకున్న అభ్యర్థులకు నిరాశ కలిగిస్తున్న జీవో 46 ను తొలగించాలని డిమాండ్ చేశారు. (6) జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు చౌకీ భరత్, జిల్లా నాయకులు ఇసాయిపేట్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**లింగంపేట్, జూలై 02, సూర్య మేజర్ న్యూస్**

లింగంపేట్ మండల కేంద్రంలో మంగళవారం కుమ్మరి శాలివాహన సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులు కుమ్మరి రాజు,ఉపాధ్యక్షులు కుమ్మరి ప్రభాకర్,క్యాషియర్ కుమ్మరి అంజయ్య,ప్రధాన కార్యదర్శి కుమ్మరి రవి కిషోర్,సలహాదారులు కుమ్మరి సాయిలు కాశీరాం రవీందర్ లను ఎన్నుకోవడం జరిగింది.

# అత్త సొమ్ము అల్లుడు దానం అన్న చందంగా....

- ప్రభుత్వ బోరు బావి అత్తమామలకు కానుకగా ఇచ్చిన ఓ దుర్మార్గపు అల్లుడు వాడే ఓ మాజీ ఎంపీటీసీ
- నేటి రామ్ మందిర్ కమిటీ చైర్మన్
- తాజాగా మందిర పునర్నిర్మాణం పేరుతో అక్రమ చెందాలకు పాల్పడుతున్న వ్యక్తుల్లో కీలక వ్యక్తి
- అధికారులారా.. ఓసారి దృష్టి సారించరూ....
- సదరు బోరు బావిని ప్రజాపరం చేయండి ప్లీజ్
- వాడి ఆగడాలకు అడ్డుకట్ట వేయండి...



**బిచ్కుంద, సూర్య మేజర్ న్యూస్, జూలై 2**

అత్త సొమ్ము అల్లుడు దానం అనే నానుడి అటు పక్క నుంచితే దాన్ని మరో అర్థం వచ్చేలా ఓ ప్రబుద్ధుడైనటువంటి ఓ మాజీ ఎంపీటీసీ గా చలామణి అయ్యి నేడు అధికారం కోల్పోయి నా నాటి టిఆర్ఎస్ ప్రభుత్వంలో నామినేటెడ్ పదవి పొంది అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం లో తన పదవిని ఊడిపోకుండా భద్రంగా చూసుకోవాలన్న నిపంతో పని చేస్తున్నటువంటి బిచ్కుంద ఎండోమెంట్ కమిటీ చైర్మన్గా ఉన్న రామ్ మందిర్ కమిటీ చైర్మన్ హెూదా లో పలు అక్రమాల పాల్పడుతున్నటువంటి హాజీ బాలరాజు గాడి అక్రమాల పరంపరలో ఓ అక్రమార్కపు కథ ఇది. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రంలోని స్థానిక 12వ వార్డులో స్థానిక ఎంపీటీసీగా గతంలో వ్యవహరించిన హాజీ బాలరాజు అనే ఓ అక్రమార్కుడు 2018 అసెంబ్లీ ఎలక్షన్ల నాటికి అప్పట్లో ఎండాకాలంలో ఎదురయ్యే నీటి ఎద్దడి దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే నిధులతో ప్రత్యేకంగా సిడిపి నిధులు అయినటువంటి కాన్స్టెన్సీ డెవలప్మెంట్ ఫండ్స్ లో భాగంగా ఆయా ఎంపిటిసిలు మరియు జెడ్పిటిసిల పరిధిలో నీటి ఎద్దడి తీర్చుకోవడానికి కొంత మొత్తంలో బోరుబావులను మంజూరు చేసుకొని ప్రజల నీటి బాధలను తీర్చడానికి ప్రత్యేకంగా వేసవి నిధులను వినియోగించుకోనేల ప్రత్యేక నిధులను కేటాయించుకునేవారు. ఆ నిధుల కేటాయింపును ఆసరా చేసుకొని అప్పటి ఎంపీటీసీగా వ్యవహరించినటువంటి హాజీ బాలరాజు నాటి ఎమ్మెల్యే. హనుమంతు షిండే ని బురిడీ కొట్టించే విధంగా ప్రజల సమస్యల పేరుతో ప్రజల కోసం నీటి ఎద్దడి తీర్చే పనిలో భాగంగా ఏకంగా తన అత్తమామలకు సంబంధించిన నివాస గృహం ఎదురులోనే అది కూడా రజక సంఘం స్థలంలో ఎమ్మెల్యే సీడీపీ ఫండ్స్ ద్వారాను లేదంటే ఎంపీటీసీల, జెడ్ పి టి ప్రత్యేక నిధులతోనో ఏమో కాని అధికారికంగా ఎలాంటి వివరాలు వెల్లడి కాకుండా గోప్యంగా బోరుబావిని వేయించుకొని మరి అందులో సంబంధిత గ్రామపంచాయతీ అయినటువంటి బిచ్కుంద మేజర్ గ్రామపంచాయతీ ద్వారా బోరను సైతం అనుసంధానించుకొని తన అత్తమామలు అయినటువంటి గడ్డం హనుమాన్లు సత్యవాళ్ళకు ప్రభుత్వ నిధులను తప్పు దోవ పట్టించేలా ప్రత్యేక కానుకలు ఇచ్చిన చందంగా పైపులైను సైతం ఏర్పరచుకొని వారి ఇంటికి ఉన్నటువంటి ప్రత్యేక ట్యాంకు నీటి సరఫరా కనెక్షన్ ఇచ్చుకోవడం కొసమెరుపు. గమనించదగ్గ విషయమేంటంటే నాటి రోజుల్లో నేడు ఎంపీపీగా విధి నిర్వహణ చేస్తున్నటువంటి షేక్ మహబూబ్ ఇన్చార్జ్ పంచాయతీ కార్యదర్శి గా విధి నిర్వహణ చేస్తూ నాటి ఎంపీపీ అయినటువంటి అప్పటి అధికార టీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీ భర్త రాజుల అశోక్ హయాంలో కొనసాగడం కోసమేరుపు. ఇదిలా ఉంటే అప్పటి ఎన్నికల్లో హడావిడితనం చేస్తూ బోరుబావులను అవసరం ఉన్న అవసరం లేకపోయినా ఎక్కడపడితే అక్కడ వేయించడం ఒక ఎత్తు అయితే ఎన్నికల ప్రచారం ఊపదుకోవడం మరో కోణం దీన్నే ఆసరా చేసుకొని తమకు ఓటు బ్యాంకు నష్టం కాకూడదు అన్న చందంగా వ్యవహరించిన నాటి అధికార ఎమ్మెల్యే సైతం వీరి ఆగడాలకు వంత పాడే తరహాలో చూసి చూడని విధంగా వ్యవహరించడం ఆసరా చేసు కోవడం ఒక ఎత్తైతే నేటికీ ప్రజా ఉపయోగపరంగా నలుగురికి సేవలందించే ఉద్దేశంతో సదరు బోరు బావి దగ్గర ఓ నీటి ట్యాంకును ఏర్పాటు చేసి నలుగురికి ఉపయోగపడే విధంగా కులాయిలను బిగించాల్సింది పోయి అప్పటి ఎంపీటీసీ హెూదాలో కొనసాగిన నేటి ఎండోమెంట్ రామ మందిరం కమిటీ చైర్మన్గా వ్యవహరిస్తున్న హాజీ బాలరాజు గాడి అత్తమామలకు కానుకగా ఇచ్చే తరహాలో వారి ఇంటి పై ఏర్పాటు చేసిన నీటి ట్యాంకు నేరుగా అనుసంధానం చేసి వ్యక్తిగతంగా వాడుకున విధంగా ఏర్పాటుచేసి చుట్టుపక్కల నివాసం ఉండే ప్రజల నోట్లో మట్టి కొట్టి చందంగా స్థానిక గ్రామపంచాయతీ అధికారులు సిబ్బంది మొదలుకొని మండల స్థాయి అధికారులైనటువంటి ఎంపీడీవో తో పాటు ఎంపీ ఓ లు సైతం ముక్కున వేలేసుకుని వాడికి బానిసల్ల మారిన విధంగా వంత పాడే విధంగా విధి నిర్వహణ చేయడం ఏంటన్న వాదనలు వినవస్తున్నాయి ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికార యంత్రాంగమైనటువంటి జిల్లా పంచాయతీ రాజ్ ఉన్నతాధికారులు మొదలుకొని డివిజనల్ ఆ తరువాత మండల స్థాయి గ్రామ పంచాయితీ అధికారులు మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తక్షణమే స్పందించి సదరు బోరుబావిని ప్రజాపయోగ పనులకు ఉపయోగకరంగా ప్రజలకు అంకితం చేసేలా స్వాధీనం చేసుకొని నేటి వరకు అక్రమాలకు పాల్పడి ప్రభుత్వ నిధులతో వేసిన సదరు బోరు బావి తమ సొత్తు అన్న చందంగా వ్యవహరించిన నాటి ఎంపీటీసీ అయినటువంటి నేటి ఎండోమెంట్ కమిటీ రామ మందిర కమిటీ చైర్మన్ అయినటువంటి హాజీ బాలరాజు పై కఠినంగా శాఖాపరమైన చర్యలు తీసుకొని సదరు బోరుబావిని స్వాధీనం చేసుకోవాలన్న అభిప్రాయాలు పలువురు కాలనీవాసులు తమ భయభ్రాంతులతో వ్యక్తం చేస్తున్నారు ఎందుకంటే సదరు వ్యక్తి ఆషామాషి వ్యక్తి కాకుండా అక్రమాలకు నేటికీ పాల్పడుతూ బెదిరింపులతో కూడిన వ్యక్తిగతంగా కక్షపూరితంగా వ్యవహరించే వ్యక్తిగానూ అవసరమైతే స్థానిక పోలీసు అధికార యంత్రాంగాన్ని గుప్పిట్లో పెట్టుకుని సర్వత్ర అన్ని పార్టీలకు సంబంధించిన ప్రముఖ వ్యక్తుల తో సంబంధాలు కొనసాగించుకుంటూ తమ భవిష్యత్తు జీవితాలతో చెలగాటం ఆడేలా పావులు కలిపే ఓ కీచకుడిలా వ్యవహరిస్తున్నాడు అన్న భయంతో చాలామంది చుట్టుపక్కల నివాస ప్రజలు తమ జీవితాలను భయభ్రాంతుల మధ్య గడుపుతున్నారు ఇకనైనా కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టర్ తెలుగు చేతి వ్రాత అర్థం కాని విధంగా రాకపోవడమే ఆయన పాలిట శాపంగా మారి కిందిస్థాయి అధికారులు సదరు అధికారిని తప్పుదోవ పట్టించే తరహాలో ఆ అధికారి అధికారాలను ఆసరా చేసుకుని ఇలాంటి దుర్మార్గపు నాయకుల నీడలో బతుకుతున్నారన్న అభిప్రాయాలకు దీటుగా జిల్లా స్థాయి ఉన్నతాధికారుల నటువంటి డిపిఓ మొదలుకొని డీఎల్పిఓ అధికారులు రంగంలోకి దిగి బహిరంగ విచారణ చేపట్టి స్పందించి తక్షణమే చర్యలు తీసుకొని సదరు బోరుబావిని స్వాధీనం చేసుకొని శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు మండల ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**జిల్లా విద్యాధికారి రాజు**

**లింగంపేట్, జూలై 02, సూర్య మేజర్ న్యూస్**

లింగంపేట్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలను మంగళవారం డీఈఓ రాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలదృష్ట పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. వాటర్ ట్యాంకులు వద్ద నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వహీద్ సిద్దీకి, ఉపాధ్యాయులు సూర్య సిఆర్పీలు విజయ్ తదితరులున్నారు.



## 5న కలెక్టర్ కార్యాలయము ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి!

**ఎడపల్లి జూలై 2,సూర్య మేజర్ న్యూస్**

గ్రామ పంచాయతీలలో పనిచేసే కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని, 5వ తేదీ లోపల వారి జీతాలను ఇవ్వాలంటూ మరియు ఇతర సమస్యల పరిష్కారంకై జులై 5 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లేష్ పిలుపునిచ్చారు. ఎడపల్లి మండలము లోని జాన్కంపేట్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్మికులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పని చేసే పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలల నుండి 8 నెలల వరకు జీతాలు పెండింగ్ లో ఉన్నాయని, కార్మికులు ఆర్థికపరమైన అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వెంటనే పెండింగ్ జీతాలను చెల్లించి, ప్రతి నెల ఐదో తారీకు లోపల ఇవ్వాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని వివిధ కేటగిరీలుగా కొనసాగించాలని, ప్రతి కార్మికునికి ఐదు లక్షలు ఇన్సూరెన్స్ చేయాలని,ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలని, తదితర డిమాండ్ల సాధనకై కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని బి.మల్లేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, లక్ష్మీ, గంగాధర్, సాయిలు, శ్రీను, రాజయ్య,గోపి తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా కుర్నాపల్లి ఎంపీటీసీకి సన్మానం.

**ఎడపల్లి, జులై 2, సూర్య మేజర్ న్యూస్**

ఎడపల్లి మండలము లోని కుర్నాపల్లి ఎంపీటీసీ వెంకయ్య గారి రామ్ రెడ్డికి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీటీసీల ఫోరం పదవి కాలం ముగియడంతో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ప్రభుత్వ ఉద్యోగస్తులతో పాటు, కులమత బేధాలు లేకుండా, పార్టీ తారతమ్యాలు లేకుండా గ్రామంలో అధికారుల సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గబ్బర్ సింగ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.